## వ్యవసాయదారులు/రైతు కూలీలు విద్యుత్ భద్రత నిమిత్తం పాటించవలసిన జాగ్రత్తలు

1. వ్యవసాయ పంపు సెట్లకు సంబంధించి మోటరు స్టార్టర్లు స్విచ్చులు ఉన్న ఇనుప బోర్డులను విధిగా ఎర్తింగు చేయవలయును.
2. విద్యుత్ షాక్ తగలకుండా ఉండేందుకు 30mA సామర్ధ్యం కలిగిన RCCB ని మాత్రమే ఉపయోగించవలెను.
3. తడి చేతులతో మరియు నీటిలో నిలబడి విద్యుత్ మోటార్లను, స్విచ్చులను, సంబంధిత పరికరాలను తాకరాదు.
4. మోటరు తిరగని యెడల విద్యుత్ స్తంభాలను ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మత్తు నిమిత్తమై ఎక్కరాదు.
5. సరియైన విద్యుత్ ధృవ పత్రము కలిగిన ఎలక్ట్రిషియన్‌ను మాత్రమే మరమ్మత్తుల కొరకు వాడుకొనవలెను.
6. పొలాల్లో తెగిపడిన, లేదా జారిపడి తక్కువ ఎత్తులో యున్న విద్యుత్ వైర్లకు దూరంగా ఉండి సంబంధిత విద్యుత్ సిబ్బందికి లేదా గ్రామ సచివాలయాలల్లో ఉన్న ఎనర్జీ సహాయకులకు గాని ఫిర్యాదు చేయవలెను.

   ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నెంబరు 1912 .
7. పంట పొలాల్లో పంటను జంతువుల బారి నుండి రక్షించేందుకు ఏర్పరచిన ఫెన్సింగులకు విద్యుత్ సరఫరా చేయరాదు.
8. ప్రమాదవశాత్తు విద్యుత్ షాకుకు గురియైన వ్యక్తిని రక్షించే ప్రయత్నంలో చేతులతో తాకకుండా ఎండు కర్రతో విద్యుత్ తీగను ప్రమాదానికి గురియైన వ్యక్తి నుండి వేరు చేయవలెను.
9. ఇన్సులేషన్ పాడైన విద్యుత్ వైర్లను ఇన్సులేషన్ టేపుతో చుట్టవలెను.
10. ఇన్సులేషన్/రబ్బరు తొడుగు ఉన్న పనిముట్లను మాత్రమే విద్యుత్ మరమ్మత్తులు చేయు సమయమందు ఉపయోగించవలెను.